JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 25-11-2025
Medchal - Malkajgiri । Tuesday 25-11-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 179 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 179 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్




- నూతన CJIగా ప్రమాణం చేసిన జస్టిస్ సూర్యకాంత్
- ఆయన ఇచ్చిన 10 ముఖ్యమైన తీర్పులు

జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 24:

న్యాయమూర్తి సూర్యకాంత్ 24 నవంబర్ న 53వ CJI గా బాధ్యతలు స్వీకరించారు. ఆర్టికల్ 370, మహిళా రిజర్వేషన్ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారంనాడు దేశ 53వ ప్రధాన న్యాయమూర్తి (CJI) గా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ జస్టిస్ సూర్యకాంత్‌లో సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఆయన జస్టిస్ బి.ఆర్. గవాయి స్థానంలో ఇటీవల సీజేఐగా నియమితులయ్యారు. నూతన సీజేఐ సూర్యకాంత్ ఫిబ్రవరి 9, 2027 వరకు పదవీకాలంలో కొనసాగుతారు. సుప్రీంకోర్టులో తన సుదీర్ఘ పదవీకాలంలో ఆయన అనేక ముఖ్యమైన, కీలక తీర్పులు ఇచ్చారు.హర్యానాలోని హిస్సార్‌లో ఒక సాధారణ కుటుంబం 10 ఫిబ్రవరి 1962న జన్మించిన జస్టిస్ సూర్యకాంత్ దేశ అత్యున్నత న్యాయస్థానం అత్యున్నత పదవికి చేరుకున్నారు. ఆయన హిస్సార్‌లో లా ప్రాక్టీస్ ప్రారంభించారు. తరువాత పంజాబ్ హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ కొనసాగించారు. 2018లో ఆయన హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

...మిగతాది 2 లో




## 2027 జనాభా గణనకు సిద్ధం..!

- మిమ్మల్ని అడిగే ప్రశ్నలు ఇవే..!

జయభేరి, న్యూ డిల్లీ, నవంబర్ 24:

కొత్త ఏడాది 2027 జనాభా గణన ప్రారంభం కాబోతున్నది. ఎన్యుమరేటర్లు ఇండ్లకు చేరుకొని సమాచారం సేకరించారు. సర్వేయర్లంతా మీ ఇంటి నిర్మాణం నుంచి దాని ఉపయోగం వరకు ప్రతిదాని సమాచారం సేకరించనున్నదారు. ఉదాహరణకు సౌరశక్తి నుంచి ఇంటర్నెట్ వినియోగం వరకు ప్రతిదానిపై సమాచారాన్ని కోరనున్నారు. ఇంటి నేల, పైకప్పు, గోడలు దేనితో తయారు చేస్తారు? ఇల్లు నివాసంగా ఉపయోగిస్తున్నారా? కార్యాలయమా..? గెస్ట్‌హౌసా? ప్రార్థన స్థలం కూడా ఉందా?.. కాలువ, నది, బావి, చేతిపంపు, నల్లాల ద్వారా నీరు అందుతుందా? ప్యాకేజ్డ్, సీసాల్లో నీటిని ఉపయోగిస్తారా? అనే సమాచారాన్ని సేకరించనున్నారు. అలాగే, టెలిఫోన్లు, స్మార్ట్‌ఫోన్ల గురించిన సమాచారం కూడా సేకరించనున్నారు. దీని ఉద్దేశం కేవలం దేశ ప్రజల జీవన ప్రమాణాలు అర్థం చేసుకోవడమే. డేటా అభివృద్ధి చెందిన భారత ప్రచారంలో కొత్త విధానాలను రూపొందించడంలో, ఇప్పటికే ఉన్న విధానాల్లోని లోపాలను సరిదిద్దడంలో

...మిగతాది 2 లో



## గోదావరి జిల్లాలపైనే దృష్టంతా..

జయభేరి, కాకినాడ, నవంబర్ 24:

జనసేన బలోపేతంపై దృష్టి పెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలం పెంచుకునేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా కొన్ని ఎంపిక చేసుకున్న జిల్లాల్లో పార్టీని మరింత విస్తృతం చేయాలని చూస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. సుదీర్ఘ పోరాటం తర్వాత ఏపీలో అధికారంలోకి రాగలిగారు. కూటమిలో కీలక భాగస్వామిగా మారారు. అయితే ఇప్పుడే బలపడేందుకు సరైన సమయం అని భావించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి కమిటీ నుంచి జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని

...మిగతాది 2 లో



## కొడంగల్ లో సీఎం రేవంత్ పర్యటన

జయభేరి, హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. కొడంగల్‌లో హరేకృష్ణ సంస్థ వారి ఆధునిక అల్పాహార వంటశాల (సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్) ను పరిశీలించారు. అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిడ్ డే కిచెన్ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఇదే సందర్భంగా నియోజకవర్గంలో రూ. 103 కోట్లతో వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసి సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు చెక్కులు, చీరలను పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కొండగల్‌ను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి సంబంధించి ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆడబిడ్డలు సంతోషంగా, ప్రశాంతంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధిస్తుందన్న విశ్వాసంతోనే వారిని ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రధానమైన విద్య, నీటి పారుదల రంగం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు కొడంగల్ ఒక ప్రయోగశాలగా ఎంచుకున్నాం. ఇంట్లో అమ్మ ఏ విధంగా ఆలోచన చేస్తుందో, అదే విధంగా అక్షయపాత్ర సహకారంతో నియోజకవర్గంలోని 312 పాఠశాలల్లో చదువుకుంటున్న 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం అల్పాహారం పెడుతున్నాం. ఏ ఒక్క విద్యార్థి ఆకలితో బాధ పడకూడదు. ఆకలితో చదువుపై శ్రద్ధ కోల్పోవద్దని విద్యార్థులకు ఆల్పాహారం పెట్టాలని నిర్ణయించాం.

...మిగతాది 2 లో

2034 నాటికి దేశంలోనే ఒక ఆదర్శవంతమైన శాసనసభ నియోజకవర్గంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గడిచిన 70 ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం వచ్చిందని, దేశం నలుమూలల నుంచి ఇక్కడికొచ్చి చూసేలా అభివృద్ధి చేసుకుని ఆదర్శవంతంగా నిలబెడుదామని చెప్పారు.



## నిరంజన్ రెడ్డి.. పుచ్చె పగులుతుంది

- కవిత మాస్ వార్నింగ్

జయభేరి, వరంగల్, నవంబర్ 24:

నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే నిరంజన్ రెడ్డి పుచ్చ లేసి పోతుందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి జాగృతి అధ్యక్షురాలు కవిత వార్నింగ్ ఇచ్చారు. తండ్రి వయసు వారని ఇప్పటికీ గౌరవిస్తున్నా. ఎక్కువ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆమె వనపర్తిలో పర్యటించారు. అక్కడ మీడియాతో మాట్లాడిన ఆమె నిరంజన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఇక్కడి బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి కారణంగా బీఆర్ఎస్ కోలుకోని విధంగా దెబ్బతింటోందని.. మూడు, మూడు సార్లు 32 మంది బీసీల పై అన్యాయంగా కేసులు పెట్టించాడన్నారు. నిరంజన్ రెడ్డి మూడు ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారు. కష్టం చేసి కట్టుకుంటే సరే...కృష్ణా నదిని కబ్జా చేసి కట్టుకున్నారన్నారు. ఈ విషయం కేసీఆర్ గారి తెలియదా? హరీష్ రావు గారు తన మనిషి అని కేసీఆర్ గారికి తెలియకుండా చేస్తున్నారా? అని ప్రశ్నించారు. నిరంజన్ గారి అరాచకాలు ఘోరతి ఘోరంగా ఉన్నాయని చిన్నపిల్లాడిని అడిగిన చెబుతున్నారని.. ఇలాంటి వ్యక్తి నాపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మీరు ఎమ్మార్వో ఆఫీస్ తగలబెట్టారు. కేసీఆర్ గారికి అది తెలిసినా ఊరుకుంటే మాత్రం అది తప్పేనన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కేసీఆర్ గారు అవకాశం ఇస్తే ప్రజల రక్తం తాగుతారా?

...మిగతాది 2 లో

## దిగ్గజ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినీ ప్రముఖులు



జయభేరి, ముంబాయి :

ప్రముఖ బాలీవుడ్ హీరో ధర్మేంద్ర (89) మృతి చెందారు. అయన గతకొంత కాలంగా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో సెఓమవారం కన్నుమూశారు. అక్టోబరు 31న ధర్మేంద్ర అనారోగ్యం పాలవగా, ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆయన చనిపోయారంటూ వార్తలు వచ్చాయి. అయన చనిపోలేదు.. సాధారణ చెకప్ కోసమని ఆస్పత్రికి తీసుకెళ్లామని ఆయన కుటుంబం తెలిపింది. అయన రోగ్యం నిలకడగానే ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హేమ మాలిని, సన్నీ దీయోల్ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ధర్మేంద్ర మృతి సంగతి

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## కొడంగల్ లో సీఎం రేవంత్ పర్యటన

మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రవేశపెడుతున్నాం. కొడంగల్ నియోజకవర్గాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుతున్నాం. మెడికల్ కాలేజీ, వెటర్నరీ, వ్యవసాయ కాలేజీ, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఫిజియో థెరఫీ, ఇంజనీరింగ్ కాలేజీ, ఏటీసీ, జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు రాష్ట్రంలో ఇప్పటివరకు లేని సైనిక్ స్కూల్‌ను కొడంగల్‌లో ప్రారంభించుకోబోతున్నాం. రేపటి తెలంగాణ పునర్నిర్మాణంలో కొడంగల్ పిల్లలను భాగస్వామ్యం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్‌ను నిర్మించుకుంటున్నాం. గొప్ప చదువు చదవాలంటే కొడంగల్ వెళ్లే విధంగా తీర్చిదిద్దాలని క్యాంపస్‌ను నిర్మిస్తున్నాం.

16 నెలలు తిరిగే లోపు అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాం. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్, మక్తల్, నారాయణపేట ప్రాంతాలను కృష్ణా నదీ జలాలతో తడపాలని, ప్రతి ఎకరాకు నీరివ్వాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించుకోవడమే కాకుండా దాదాపు 5 వేల కోట్ల రూపాయలతో ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పించాం. భూ సేకరణ విషయంలో 95 శాతం రైతులు స్వతంత్రంగా ముందుకొచ్చి ప్రాజెక్టులు కట్టాలని భూమిలిచ్చారు. రేపు మంత్రివర్గంలో ఆమోదం పొందితే మూడు నెలల్లో పనులు ప్రారంభమవుతాయి.

రైతులు అడిగిన ఇండ్లు, నష్టపరిహారం ఇచ్చాం. లగచర్ల, హకీంపేట, పోలెపల్లి ప్రాంతంలో రైతులు ముందుకొచ్చి ఇస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలను స్థాపించి లగచర్ల పారిశ్రామిక వాడను అభివృద్ధి చేస్తున్నాం.

కొడంగల్ ఒక గొప్ప పారిశ్రామిక కేంద్రంగా, దేశ రాజధాని ఢిల్లీ పక్కన నొయిడా అభివృద్ధి చెందినట్టుగా, తెలంగాణ నొయిడాగా తీర్చిదిద్ది కొడంగల్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తాం. ఇక్కడి పిల్లలకు విద్యతో పాటు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే ప్రణాళికలు చేస్తున్నాం. ఇక్కడ పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే రైల్వే లైన్ కావాలి. అందుకే వికారాబాద్ - కృష్ణా రైల్వే లైన్ (వికారాబాద్, పరిగి కొడంగల్ నారాయణపేట్, మక్తల్) నుంచి కర్నాకట రాష్ట్రానికి రైలు మార్గం కోసం కేంద్ర ప్రభుత్వ ఆమోదమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేశాం.

70 ఏండ్లుగా వత్తులేసుకుని ఎదురుచూస్తున్న రైల్వే లైను పనులు తొందరలోనే మొదలుపెట్టబోతున్నాం. ఇక్కడ ఉన్న సున్నపు గునులను దృష్టిలో పెట్టుకుని కొడంగల్ మండలంలో తొందరలోనే సిమెంట్ పరిశ్రమను పెట్టి ఇక్కడ ఉద్యోగాలు కల్పించబోతున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు పంపిణీ చేయడానికి కోటి చీరెలను సారెగా నాణ్యత కలిగిన చీరలను అందిస్తున్నాం. ప్రతి ఆడబిడ్డకు చీర అందాలి. ప్రతి ఆడబిడ్డ ఇంటికెళ్లి చీర అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో బడి, గుడి, తాగడానికి మంచినీరు, ఇందిరమ్మ ఇండ్లు.. కావాలి. ఇలాంటి పనులు చేయాలంటే రాబోయే సర్పంచు ఎన్నికల్లో మంచి వారిని గెలిపించుకోవాలి.. అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని 300 కోట్ల రూపాయల చెక్కును అందించారు. అంతకుముందు మహిళా శక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న బస్సుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

## నిరంజన్ రెడ్డి.. పుచ్చె పగులుతుంది

ఎదుల రిజర్వాయర్ కూడా మీరు పూర్తి చేయలేదు. కానీ మీకు మీరే నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు పెట్టుకున్నారు. జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. పాత వాటికే కనెక్ట్ చేసి నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు పెట్టుకోవటం సరికాదు. పెబ్లేరు సంత చాలా ఫేమస్. అక్కడ 32 ఎకరాలను నిరంజన్ రెడ్డి మనుషులు కబ్జా పెట్టి అమ్ముకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. వనపర్తి, పెబ్బేరు ఎక్కడైనా కబ్జా లేనా? నిరంజన్ రెడ్డి గారి భూదాహానికి అంతులేదా అని ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తులను ఏ పార్టీ కూడా ఎంకరేజ్ చేయవద్దని..ఇలాగే ఉంటే బీఆర్ఎస్ పార్టీ జిల్లాలో బతికి బట్టకట్టదన్నారు. హరీష్‌రావు మనిషి కాబట్టే నిరంజన్ రెడ్డిపై సీఎం చర్యలు తీసుకోవటం లేదన్నారు. నేను చేసిన విమర్శలకు సమాధానం చెప్పకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేద్నారు. మీ అరాచకాలు కేసీఆర్ గారి తెలియవని అనుకుంటున్నా. అందుకే మీడియా ద్వారా చెబుతున్నానన్నారు. ఇలాంటి వాళ్లను ప్రజల మీదకు రుద్దటం అన్యాయమన్నారు. తెలంగాణ తెచ్చుకున్నదే బీమా, నెట్టంపాడు, కల్వకుర్తి లాంటి ప్రాజెక్ట్ లు పూర్తి చేయటానికి. కానీ ఇప్పుడు వరకు అది జరగలేదన్నారు.

2004, 2005 లోనే ఇక్కడ ప్రజల భూములు తీసుకున్నారు. వారికి ఆర్ అండ్ ఆర్ కాలనీ కట్టించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. పైగా ఇష్టమున్నట్లు గేట్లు ఎత్తటంతో సగం ఊళ్లోకి నీళ్లు వస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రావుల చంద్రశేఖర్ రావు గారు మంచి మనిషి. అవినీతి మరక లేని వారు. ఆయన కేసీఆర్ గారికి ఈ విషయాన్ని చెప్పి ప్రజలకు న్యాయం చేయాల్సిందన్నారు. ఇప్పటికైనా ఈ అంశంలో ఇక్కడి ప్రజల తరపున ముందుండి పోరాడాలని కోరారు.

## దిగ్గజ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

తెలుసుకుని సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. భారతీయ చలనచిత్ర రంగంలో రారాజుగా వెలుగొందిన నటుడు ధర్మేంద్ర మరణం చాలా బాధాకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సందేశంలో పేర్కొన్నారు.

ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతి పట్ల దర్శక, నిర్మాత కరణ్ జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు.

## గోదావరి జిల్లాలపైనే దృష్టంతా..

నిర్ణయించారు. అయితే గత ఏడాది అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రస్థాయి కమిటీని ప్రకటించారు. అయితే ఈసారి గ్రామ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తుండడం విశేషం. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పవన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గడిచిన ఎన్నికల్లో 100 స్ట్రైక్ రేట్ తో జనసేన విజయం సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించింది. నామినేటెడ్ పదవుల్లో సైతం ప్రాతినిధ్యం తగ్గించుకుంది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని చూస్తోంది. అందుకే గ్రామ, మండల కమిటీలకు ప్రాధాన్యమిస్తోంది. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయ బృందం వివిధ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు, వీర మహిళలకు సమావేశాలు నిర్వహించింది.

క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సూచనలను స్వీకరించింది. ఈ డేటాను ఆధారంగా చేసుకుని కమిటీల కూర్పును రూపొందిస్తున్నారు. దిగువ స్థాయి కార్యకర్తల మనోభావాలను సైతం తెలుసుకునే ప్రయత్నం చేశారు.ప్రస్తుతం ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విశాఖలో జనసేనకు ప్రాతినిధ్యం ఉంది. అందుకే ఈసారి రాయలసీమతో పాటు కోస్తా జిల్లాలపై దృష్టి పెట్టాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలపై పవన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

అక్కడి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి కార్యక్రమాలను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. కేవలం ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణుల సహాయం తీసుకోవడమే కాదు.. పార్టీ బలాన్ని విస్తరించడం పై దృష్టి పట్టాలని నిర్ణయించారు. మండల, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పడితే ప్రజల సమస్యలను త్వరగా స్పందించవచ్చని.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే జనసైనికులు జోష్ నింపే వార్త చెప్పారు పవన్ కళ్యాణ్. ఇప్పటివరకు జనసేనకు గ్రామస్థాయిలో కమిటీలు లేవు. అయితే ఈ కమిటీల ద్వారా స్థానిక సంస్థల్లో కొన్ని పదవులు దక్కించుకోవాలన్నది పవన్ ప్లాన్.

# ఇక విద్యావిధానంపై దృష్టి

**ప్రధాని నరేంద్రమోదీ మెకాలే విద్యా విధానాన్ని 2035 నాటికి భారత్ నుంచి పూర్తిగా తొలగించాలనే సంకల్పం వ్యక్తం చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పొచ్చు. ఇది భారత ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించే సాహసోపేత ప్రయత్నం. ఇప్పటి ప్రపంచం టెక్నాలజీ ఆధారంగా వేగంగా మారిపోతుంది.**



ఆర్టిఫిషియల ఇంటలిజెన్స్ అంటే అంతర్జాతీయ మేధస్సు ముఖ్యంగా అమెరికా టెక్నాలజీ ప్రభావం ప్రపంచాన్ని ఒకే గ్లోబల్ విలేజ్‌గా మార్చేస్తోంది. అందువల్ల ప్రపంచ ధోరణికి అనుగుణం గా మన విద్యా విధానాన్ని మలచడం అవసరం.దేశ భవిష్యత్తు నిర్మాణానికి అఖండ పునాదిగా నిలవాల్సిన భారత విద్యా వ్యవస్థ,, నేడు లోపాలు, నిర్లక్ష్యం, అసమానతల భారంతో ఆధారాలు దెబ్బతిన్న శిఖరంలా విద్యా వ్యవస్థ క్రమంగా క్షీణిస్తోంది. విద్య కేవలం బోధన కాదు, అది ఆర్థిక స్వావలంబనకు, సాంకేతిక శక్తి సంపన్నతకు, సామాజిక న్యాయ సాధనకు మార్గం చూపే విప్లవాత్మక శక్తి. ప్రతి విద్యార్థి సక్రమంగా మానవ వనరుగా వికసిస్తే భారతదేశం జ్ఞాన విప్లవానికి కేంద్రబిందు వుగా అవతరిస్తుంది. కానీ ప్రభుత్వాల నిర్లక్ష్యం, నిధుల లోటు, విధాన అస్పష్టత నాణ్యమైన విద్యను అడ్డుకుని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను దెబ్బతీశాయి.ఏడు దశాబ్దాల సంస్కరణలు, విద్యా కమిషన్లు, విధానాలు గుణాత్మక విద్యను అందించడంలో విఫలమయ్యాయి. అక్షరాస్యత 80.9% ఉన్నప్పటికీ ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఉన్నాయి. నూతన జాతీయ విద్యా విధానం2020 అవకాశాలు, సవాళ్లు రెండూ కలిగి ఉన్నప్పటికీ, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా దాన్ని మలచుకుంటే విద్యలో నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుంది.భారత విద్యా వ్యవస్థలో అత్యంత ఆందోళనకర అంశం స్థూల నమోదు నిష్పత్తి క్షీణత. విద్యా స్థాయిలు పెరిగే కొద్దీ విద్యార్థుల నమోదు పడిపోవడం దేశ భవిష్యత్తుకే సవాలుగా మారింది. 'యునైటెడ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్' ప్రకారం ప్రాథమిక స్థాయిలో నమోదు 82.2%, హయ్యర్ సెకండరీలో 35.8%, ఉన్నత విద్యలో కేవలం 28.4% మాత్రమే. నూతన విద్యా విధానం 2035 నాటికి 50% లక్ష్యం నిర్దేశించినా, ప్రస్తుత స్థితిలో అది కష్టసాధ్యం. అభివృద్ధి చెందిన దేశాలు 6-8% జీడీపీని విద్యపై ఖర్చు చేస్తే, భారత్ ఇంకా 3% కన్నా తక్కువే ఖర్చు చేస్తోంది. కొఠారి కమిషన్ సూచించిన 6% పెట్టుబడి ఇప్పటికీ నెరవేరలేదు. ఉన్నత విద్యలో సీట్ల కొరత, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఆర్థిక లోటు, మాతృభాష బోధన లోపం సమస్యలుగా మారాయి. ఫలితంగా యువత నాణ్యమైన విద్యను పొందడంలో వెనుకబడుతోంది. అందువల్ల విద్యా సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక విధానాల అమలు అత్యవసరం.భారత విద్యా వ్యవస్థ నాలుగు స్థాయిల్లో అభివృద్ధి చెందుతున్నా ప్రతి దశకు ప్రత్యేక సవాళ్లు కొనసాగుతున్నాయి. ప్రాథమిక స్థాయిలో సర్వశిక్షా అభియాన్, మిడ్‌డే మీల్స్‌తో చేరిక పెరిగినా మౌలిక వసతుల లోపం, ఉపాధ్యాయుల కొరత, నేర్చుకునే సమస్యలు ఉన్నాయి. మాధ్యమిక స్థాయిలో నమోదు ఎక్కువైనా బాలికల డ్రాప్ అవుట్, పాత సిలబస్, నైపుణ్యాభివృద్ధి లోపం సమస్యలుగా ఉన్నాయి. ఇంటర్మీడియట్‌లో పరీక్షా ఒత్తిడి, ఆత్మహత్యలు, అధ్యాపకుల కొరత, ప్రైవేట్ కోచింగ్ ఆధిపత్యం విద్యను భారంగా మారుస్తున్నాయి. ఉన్నత విద్యలో ఐఐటీలు, ఐఎంఎంలు అంతర్జాతీయ గుర్తింపు పొందినా, 'కేంద్ర విశ్వవిద్యాలయాలు' పరిమిత అందుబాటుతో సాధారణ విద్యార్థులకు అందని ద్రాక్షలుగా మారాయి. 'రాష్ట్ర విశ్వవిద్యాలయాలు' నిధుల కొరత, అధ్యాపకుల ఖాళీలతో బలహీనపడుతున్నాయి. 'పరిశోధన'పై ప్రతికూల ప్రభావం ఏర్పడుతోంది.వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు.. అధ్యాపకులు లేకుండా ఎలా చదువుతున్నారు, ఎలా పరీక్షలు రాస్తున్నారు, ఎలా ఉత్తీర్ణులవుతున్నారు అనేదే పెద్ద ప్రశ్న. 'ప్రైవేట్ యూనివర్సిటీలు' ఆధునిక సదుపాయాలు కలిగివున్నప్పటికీ, అధిక ఫీజుల సామాన్య విద్యార్థులకు అందుబాటులో లేవు, వాటిలో రిజర్వేషన్ల అమలు లేదు. యూనివర్సిటీలకుఎన్‌ఐఆర్‌ఎఫ్ లో ప్రాంతీయ బలాలు కాపాడుతూ గ్లోబల్ ప్రమాణాలు సాధించడం సవాలుగా మారింది. 'స్కిల్ యూనివర్సిటీలు' స్థాపించడం ద్వారా, యువతకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నైపుణ్యాధారిత విద్యా వ్యవస్థను బలపరచడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. విద్యా అవకాశాలు విస్తరించినప్పటికీ నాణ్యతలో అసమానత పెరుగుతోంది. దీన్ని అధిగమించడానికి కేంద్ర,రాష్ట్ర సమన్వయం, స్థిరమైన నిధుల కేటాయింపు, నైపుణ్య ఆధారిత విద్యా విధానం, పరిశోధన ప్రోత్సాహం అత్యవసరం. విద్యఉద్యోగ అనుసంధాన లోపంతో ఇవి కేవలం నిరుద్యోగులను ఉత్పత్తి చేసే కర్మాగారాలుగానే మిగిలిపోతున్నాయనడంలో సందేహం లేదు.సాంకేతికత ఆధునిక ప్రపంచాన్ని వేగంగా మార్చుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, డిజిటల్ గవర్నెన్స్, స్పేస్ రీసెర్చ్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిణామాలను సమర్థవంతంగా నడిపే సాధనం 'శక్తివంతమైన విద్యా విధానం'. ప్రస్తుత పరీక్షా వ్యవస్థ, మార్కులు, ర్యాంకులపై ఆధారపడటం, విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను అణచి, 'పట్టా ఉన్నా ఉద్యోగం లేని' పరిస్థితిని సృష్టిస్తోంది. సమాచార యుగంలో ఉపాధి అవకాశాలు, అంతర్జాతీయ అధ్యాపక మార్పిడి, శాస్త్ర,సాంకేతిక నైపుణ్యాలు అత్యవసరం. పాఠశాల స్థాయిలో బలమైన శాస్త్ర విద్య, నైపుణ్యాధారిత బోధన, అనుభవాత్మక పాఠ్య ప్రణాళిక అవసరం. డిజిటల్, ఇన్నోవేషన్ కోర్సులు, ఆన్‌లైన్ లెర్నింగ్ గ్రామీణ విద్యార్థులకు కొత్త అవకాశాలను ఇస్తాయి.స్థిరమైన ప్రగతికి మౌలిక వనరుల పెంపు, ఆధునిక సిలబస్, పరిశోధన ప్రోత్సాహం, నైపుణ్య ఆధారిత కోర్సులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ టెక్నాలజీ వంటి రంగాలను తప్పనిసరిగా చేరవేయాలి. యూనివర్సిటీలలో 'పారిశ్రామిక విభాగాలు' స్థాపించడం ద్వారా విద్య,ఉద్యోగ అనుసంధానం బలపడుతుంది. పాలన, ఆర్థిక సామర్థ్యం ఆధారంగా రాష్ట్రాల సంస్కరణల్లో వైవిధ్యం కొనసాగుతోంది. రాష్ట్ర యూనివర్సిటీలకు ప్రత్యేక బ్లాక్ గ్రాంట్లు, ప్రైవేట్ యూనివర్సిటీలలో 'ఫీజుల నియంత్రణ కమిషన్' ఏర్పాట్లు అవసరం. విద్యను శక్తివంతమైన సాధనంగా మార్చి, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడానికి, అన్ని రాష్ట్రాలు ప్రత్యేకంగా విప్లవాత్మక మార్గదర్శిగా, అధికారిక పత్రంగా 'నూతన విద్యా విధాన పత్రం'లను రూపొందించుకోవడం అత్యవసరం.



## కొనసాగుతున్న రైతన్నా నీ కోసం..

✍ జయభేరి, విజయవాడ, నవంబర్ 24:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నేటి (నవంబర్ 24) నుండి 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభమవుతుంది. సీఎం చంద్రబాబు ఆదేశానుసారం రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు మొత్తం 7 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ నెల 24 నుండి 29 వరకు వ్యవసాయ అధికారులు ప్రతి రైతు ఇంటికి స్వయంగా వెళ్లి రైతుల సమాచారాన్ని సేకరించడంతో పాటు, వారికి పలు ముఖ్య సూచనలు చేయనున్నారు.వ్యవసాయ అధికారులు రైతులను సాంప్రదాయంగా వస్తున్న పంటల సాగును కాకుండా, నూతన, లాభదాయకమైన పంటల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించి, సిద్ధం చేయనున్నారు. మార్కెట్ ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, దానికి అనుగుణంగా పంట మార్పిడి చేసుకునే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తారు. దీంతో పాటుగా, పంటల సాగులో ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం వంటి వాటిపై కూడా రైతులకు అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, రైతు సేవ కేంద్రంలో పనిచేసే అగ్రికల్చర్ అసిస్టెంట్‌తో పాటు ఆరుగురు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి రైతుల సమాచారాన్ని సేకరిస్తారు. అలాగే, 'పంచ సూత్రాల' అమలుపై రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయ అధికారులను కూడా భాగస్వామ్యం చేసింది. ఈ అధికారులు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించేలా తగిన సూచనలు చేయనున్నారు.ప్రతి మూడు కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి.. ఒక్కొక్క బృందం రోజుకు 30 క్లస్టర్లు (90 గృహాలు) సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబర్ 24 నుంచి 29 వరకు అధికారుల బృందాలు రైతుల ఇళ్లకు వెళ్లి సీఎం సందేశ లేఖ, కరపత్రం అందజేస్తారు. ఏపీఏఐఎంఎస్ యాప్ వినియోగంపై అన్నదాతలకు అవగాహన కల్పిస్తారు. ఈ క్రమంలో రైతుల నుంచి సూచనలు, ఫిర్యాదులు అధికారులు స్వీకరిస్తారు.రైతన్న మీకోసం కార్యక్రమం పూర్తయ్యాక నవంబర్ 30న సమావేశాలు నిర్వహిస్తారు. రైతుల ఇళ్లకు వెళ్లి వారి వద్ద నుంచి సేకరించిన ఫిర్యాదులు, సూచనలకు సంబంధించిన డేటాను సమీకరించి డిసెంబరు 2 వరకు విశ్లేషిస్తారు. డిసెంబర్ 3న 2026, 27 సంవత్సరానికిగానూ కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడానికి ప్రతి రైతుసేవా కేంద్రంలో చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ముగింపులో, డిసెంబర్ మూడవ తేదీన ప్రతి రైతు సేవ కేంద్రంలో వర్క్‌షాప్ నిర్వహించి, ఖరీఫ్, రబీ పంటల సాగుపై రైతులకు అవసరమైన సూచనలను అధికారులు చేయనున్నారు.

## 2027 జనాభా గణనకు సిద్ధం..!

సహాయపడనున్నది.2027 జనాభా లెక్కల మొదటి దశ కోసం గృహాల జాబితా, గృహాల గణన షెడ్యూల్ జాబితాను తయారు చేసే ప్రచారాన్ని కేంద్రం ముమ్మరం చేసింది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగనుండగా.. ఇందు కోసం 30కిపైగా ప్రశ్నల జాబితా సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో జారీ చేయనున్నారు. ఇంటి యజమాని నుంచి ఇంట్లో ఉన్న కారు, మోటార్ సైకిల్, సైకిల్, మోపెడ్ గురించిన సమాచారం సేకరిస్తారు. ఇంట్లో వంట చేయడానికి ఏమి ఉపయోగిస్తున్నారు? కలప, పంట వ్యర్థాలు, పిడకలు, బొగ్గు, గోబర్ గ్యాస్, కిరసనాయిల్, ఎల్‌పీజీ, పీఎన్‌జీ, సోలార్ ఎనర్జీ ఇలా ఏం వాడుతున్నారో తెలుసుకొని రికార్డు చేయనున్నారు. టీవీ, ల్యాప్‌టాప్, ల్యాండ్‌లైన్, మొబైల్ ఫోన్‌లలో డిష్, డీటీహెచ్ వినియోగిస్తున్నా ఆ సమాచారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే గోధుమ, జొన్న, బియ్యం, మిల్లెట్, మొక్కజొన్న వాడకం గురించి కూడా ప్రశ్నలు ఉంటాయి.2027 జనాభా లెక్కల మొదటి దశ వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో ఇళ్ల వివరాలు, అందులో నివసించే ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకోనున్నారు. ప్రస్తుతం, లడఖ్, పశ్చిమ బెంగాల్ మినహా దేశవ్యాప్తంగా తొలిదశ సర్వే కోసం రిహార్సల్స్ జరుగుతున్నాయి. ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి డేటాను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయనున్నారు. తొలిసారిగా డిజిటలైట్ చేస్తుండం వల్ల జనాభా గణణ డేటా త్వరలోనే అందుబాటులోకి రానున్నది. గతంలో జనాభా గణన వివరాలు వేగంగా అందుబాటులోకి వచ్చినా.. వివరణాత్మక డేటా వచ్చేందుకు చాలా సంవత్సరాలు పట్టేది. రెండో దశలో 2027లో దేశ వ్యాప్తంగా జనాభా గణన ఉంటుంది. ఇందులో కుల గణన కూడా ఉంటుంది. స్వాతంత్ర్యం తర్వాత జనాభా గణణలో మొబైల్ యాప్స్, పోర్టల్స్‌ను ఉపయోగిస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఉంటాయి. రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ ఆఫీస్ ఆఫ్ ఇండియా అన్ని రాష్ట్రాలకు వివరణాత్మక సూచనలను పంపింది.

## కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

**జస్టిస్ సూర్యకాంత్ 10 ముఖ్యమైన తీర్పులు**

**1.ఆర్టికల్ 370 పై చారిత్రాత్మక తీర్పు**
జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తున్న ఆర్టికల్ 370ని రద్దు చేసే నిర్ణయాన్ని సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఒకరు. ఈ తీర్పు గత కొన్ని సంవత్సరాలలో అత్యంత చర్చనీయాంశమైన రాజ్యాంగ నిర్ణయాలలో ఒకటి.

**2. దేశద్రోహ చట్టంపై స్టే**
సెక్షన్ 124A (దేశద్రోహం) పై స్టే విధించారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని సమీక్షించే వరకు దానిని అమలు చేయవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించిన ధర్మాసనంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు.

**3. పెగాసస్ స్పైవేర్ వివాదం**
పెగాసస్ స్పైవేర్ కేసులో జస్టిస్ సూర్యకాంత్ విచారణ కోసం సైబర్ నిపుణులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నవారిలో ఒకరు. జాతీయ భద్రత పేరుతో ప్రభుత్వానికి అపరిమిత అధికారాలు ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది.

**4. బిహార్ ఓటర్ల జాబితా వివాదం**
ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఓటర్ల జాబితా నుండి తొలగించిన 65 లక్షల మంది పేర్ల పూర్తి వివరాలను బహిరంగపరచాలని ఆయన ఎన్నికల సంఘానికి ఆదేశించడం తెలిసిందే.

**5. మహిళల హక్కులు, స్థానిక సంస్థల పాలన**
ఒక మహిళా సర్పంచ్‌ను పదవి నుండి తొలగించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ ఆమె పదవిని జస్టిస్ సూర్యకాంత్ పునరుద్ధరించారు. మహిళలపై వివక్షతను అంగీకరించలేమని తన తీర్పులో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్తో సహా అన్ని బార్ అసోసియేషన్లలో 1/3 సీట్లను మహిళలకు రిజర్వ్ చేయాలని సూచించారు. ఇది ఒక చారిత్రాత్మక చర్యగా పరిగణిస్తారు.

**6. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై పరిశీలన**
ఇటీవల గవర్నర్, రాష్ట్రపతికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని విషయాల్లో ప్రశ్నలు లేవనెత్తున్నాయి. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలకు సంబంధించిన ముఖ్యమైన కేసులను విచారిస్తున్న రాజ్యాంగ ధర్మాసనంలో ఆయన ఒకరు. అయితే దీనిపై ఇంకా నిర్ణయం రావాల్సి ఉంది.

**7. ప్రధాని మోదీ భద్రతా లోపంపై విచారణ**
2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటన సందర్భంగా భద్రతా లోపం తలెత్తింది. దీనిపై జస్టిస్ ఇందు మల్హోత్రా అధ్యక్షతన విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

**8. వన్ ర్యాంక్-వన్ పెన్షన్ (OROP)**
వన్ ర్యాంక్‌వన్ పెన్షన్ OROP పథకానికి ఆయన రాజ్యాంగపరమైన గుర్తింపు ఇచ్చారు. ఈ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు.

**9. మహిళా హక్కులపై బలమైన వైఖరి**
న్యాయ వృత్తి, సంస్థలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం కాలాన్ని బట్టి అవసరమని, కాబట్టి బార్ అసోసియేషన్లలో రిజర్వేషన్లు అవసరమని ఆయన తన ప్రత్యేక తీర్పులో స్పష్టం చేశారు.

**10. రణవీర్ ఇలాహాబాడియా కేసు**
అవమానకరమైన, తీవ్ర వ్యాఖ్యలపై పాడ్‌కాస్టర్ రణవీర్ ఇలాహాబాడియాను జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ అంటే సామాజిక మర్యాదలను ఉల్లంఘించే హక్కు కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ అనేక జాతీయ, అంతర్జాతీయ న్యాయ సంస్థలకు సహకరించారు. ఆయన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పాలక మండలిలో సభ్యుడిగా ఉన్నారు. వివిధ న్యాయ కమిటీలలో జస్టిస్ సూర్యకాంత్ చురుకైన పాత్ర పోషించారు.

# అయ్యప్ప దీక్షలతో మానసిక పరివర్తన

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నివాసంలో మహా పడిపూజ పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 24:**

ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో పడి పూజ కార్యక్రమం ఆద్యంతం ప్రతి ఒక్కరిని భక్తి పారవశ్యంలో మునిగేలా చేసింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావుతో పాటు పలువురు నాయకులతో కలిసి దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాలు అందజేశారు. అయ్యప్ప ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.. నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం. ఇంత మంది అయ్యప్ప భక్తులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది. మంచి ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకువస్తుంది. ఈర్ష్యా, ద్వేషాలు, దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుంది. భగవంతుడు కూడా చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనే కదా,41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం. చన్నీటి స్నానం, ఒక్క పూట భోజనం, కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు. వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్ష పరుల్లో కల్గుతుంది. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి,పంటలతో, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్న. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అభినందనలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, తెలంగాణ రాష్ట్ర మహిళా, సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ్రుశోభారాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్, డిసిసి ప్రెసిడెంట్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నారపల్లిలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం

**జయభేరి, మేడ్చల్:**

నారపల్లి లోని ఘట్ కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన నూతన కాప్రా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 14 ఎక్సైజ్ పోలీస్ (సర్కిల్ ఇన్స్పెక్టర్) స్టేషన్ కార్యాలయాలు ప్రారంభించడం జరుగుతుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 9 ఎక్సైజ్ పోలీస్ (సర్కిల్ ఇన్స్పెక్టర్) స్టేషన్ లు ప్రారంభించడం జరుగుతుంది. కొన్నింటికి ల్యాండ్ అలాట్మెంట్ జరగలేదు. రెంట్ లో పోలీస్ స్టేషన్ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఎక్సైజ్ మినిస్టర్, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ల్యాండ్ అలాట్మెంట్ చేయించి వాటికి కొత్త భవనాలు ఏర్పాటు చేయిచే బాధ్యత తీసుకుంటాము.. కల్తీ విషయంలో , డ్రగ్స్ విషయంలో, విద్యార్థులు డ్రగ్స్ కి అలవాటు పడకుండా చర్యలు తీసుకునే విధంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ చూసుకోవాలని అన్నారు.

## ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర ప్రమాదం

- యువకులు మృతి



**జయభేరి, మేడ్చల్:**

బైక్ స్కిడ్ అయ్యి ఇద్దరు మృతి చెందిన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేపాల్ కు చెందిన కమల్ (20) దామర్ (16) ఘట్కేసర్ లో నివాసం ఉంటున్నారు. స్కూటీపై భోగారం వెళ్లి తిరిగి వస్తుండగా కొండాపూర్ సమీపంలో స్కూటీ స్కిడ్ అయి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఘట్కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని. డెడ్ బాడీలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## అదుపు తప్పిన కారు.. దుకాణాలు ధ్వంసం

**జయభేరి, అల్వాల్:**

అల్వాల్ పోలీస్ స్టేషన్ మచ్చ బొల్లారంలోని సెలెక్ట్ థియేటర్ వద్ద కారు బీభత్సం సృష్టించింది. సెలెక్ట్ థియేటర్ వద్ద దుకాణాలు, వ్యాపార సముదాయాలపై ఎర్రిగా కారు దూసుకెళ్లింది. మచ్చ బొల్లారం నుండి సెలెక్ట్ థియేటర్ వైపుకు వెళ్తున్న క్రమంలో అదుపుతప్పడంతో ఘటన.. వాహనదారుడు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో కారు ధ్వంసమయింది. డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆతడిని ఆసుపత్రికి తరలించారు. అల్వాల్ పోలీసులు ఘటన స్థలికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఘటనలో దుకాణాలు ధ్వంసమైయాయి. అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.

## యాదగిరిగుట్టలో డార్మిటరీ హాళ్లు

- టెంపుల్ సిటీలో గెస్ట్ హౌస్ లు
- అభివృద్ధిపై ఆలయ ఈవో వెంకట్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పెండింగ్ బిల్లులకు తక్షణమే చెల్లింపులు భక్తుల సదుపాయాలకు మాస్టర్ ప్లాన్
- తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**జయభేరి, యాదగిరిగుట్ట:**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం యాదగిరిగుట్ట దేవస్థానం విచ్చేసిన ప్రెసిడెన్సియల్ సూట్ అతిథి గృహంలో యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి, భక్తుల వసతి, సదుపాయాలకు సంబంధించి ఆలయ ఈవో వెంకట్రావు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, ఇంజనీరింగ్ అధికారులచే రివ్యూ ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ రివ్యూలో ఆలయ ఈవో వెంకట్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసారు. సదుపాయాలు అభివృద్ధి పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట దేవస్థానం సంబంధించి బకాయిలు పెండింగ్ ఏమీ ఉన్న పూర్తి వివరములతో నివేదిక అందజేయాలన్నారు. అభివృద్ధికి సంబంధించి బకాయి బిల్లులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే క్లియర్ చేయిస్తానని తెలియజేశారు. అదే మాదిరిగా కొండపైన భక్తులు నిద్రచేయుటకు పూర్తిస్థాయిలో డార్మెటరి హాల్స్ నిర్మాణము, టెంపుల్ సిటీలో దాతల ద్వారా నిర్మాణం చేయబడు అతిథి గృహాలకు సంబంధించి, పెండింగ్ ఉన్న పనులకు సంబందించి, సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటుకు సంబందించి ప్రణాళికలు రూపొందించి వెంటనే సమర్పించుటకు తెలియజేశారు. ఈ ప్రణాళికల ప్రకారంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి బడ్జెట్ కూడా శాంక్షన్ చేయించి అభివృద్ధి పనులన్నీ పూర్తయ్యేలా పూర్తయ్యేటట్లు చూస్తానని తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులకు అన్నదానం అందిచుట కొరకు మాస్టర్ ప్లాన్ తయారు చెయ్యాలని, దానికి సంబంధించిన విధి విధానాలతో నివేదిక ఇవ్వమని ఆదేశించారు. భక్తులకు సదుపాయాలు కల్పించు విషయంలో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా అన్ని పనులు త్వరిత గతిన పూర్తి చేయించుటకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు అవసరం ఉన్న యెడల ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు పంపి అట్టి ప్రతిపాదనలతో అనుమతులు మంజూరు చేయించబడునని తెలిపారు.

## మదాసి కురువ కులస్తులకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు బేషరతుగా జారీ చేయాలి

- షాద్ నగర్ ఆర్డీవో సరితకు వినతి పత్రం అందజేసిన
- మదాసి మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.కురువ విజయ్ కుమార్...



**జయభేరి, షాద్ నగర్, నవంబర్ 25 :**

మాదాసి మాదారి గురువులకు తక్షణమే వినతి పత్రాలను జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర మాదాసి మాదారి ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కురువ విజయ్ కుమార్ షాద్ నగర్ ఆర్డీవో సరితకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మదాసి కురువ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు బేషరతుగా జారీ చేయాలని డిమాండ్ చేశారు. కుల పత్రాల జాతీయం జరిగితే గ్రామ గ్రామాన ఉధ్యమాన్ని ఉదృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మదాసి కురువల డిమాండ్స్ వెంటనే నెరవేర్చి ముఖ్యమంత్రి మాటకు రెవెన్యూ అధికారులు గౌరవించాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని మదాసి మదారి కురువ కులజులందరికీ కులపత్రాలు జారీ చేయాలి. జాతీయ ఎస్సీ కమీషన్ సిఫారసులు అమలు చేయాలి.తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన మెమో నంబర్ 1268 ప్రకారం, జీవో నంబర్ 19 ప్రకారం మదారి కురువ కులజులందరికీ కులపత్రాలు జారీ చేయాలి. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను డబ్ల్యూపి 35188/2023 జడ్జ్ మెంట్ ప్రకారం మదారి కురువ కులస్తులందరికీ కులపత్రాలు జారీ చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు సిందం విఠలయ్య, జిల్లా ఉప అధ్యక్షులు బండ వెంకటేష్, దయ్యాల నర్సింలు, కోరే రాజు, బండల బాలరాజు, పెద్ద మల్లన్న, బండ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం పేరిట మోసం

**జయభేరి, సంగారెడ్డి:**



కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇప్పిస్తానని పేదలను నమ్మించి ఓ వ్యక్తి మోసం చేసాడని బాధితులు ఆరోపించారు. అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట కు చెందిన బీహెచ్ఈఎల్ ఎంప్లాయి ప్రసన్న కుమార్ పై ఆరోపణలు చేసారు. జోష్ బ్రదర్ అనే మధ్యవర్తి ద్వారా ప్రసన్న కుమార్ పరిచయమయ్యాడు. ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ. 3 లక్షల నుంచి నాలుగైదు లక్షలు వసూలు చేశాడు. మొత్తం 69 మంది వద్ద నుంచి రూ. 2.50 కోట్లకు పైగా మోసం చేశాడని ఆరోపించారు. జోష్ అనే వ్యక్తి ద్వారా డబ్బులు ప్రసన్న కుమార్ తీసుకున్నాడు. 2021 నుంచి నేడు, రేపు ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పాడని ఆరోపించారు. కిష్టారెడ్డిపేట లోని ప్రసన్న కుమార్ ఇంటికి వెళ్తే వాచ్ మెన్ , కుక్కలతో దాడి చేయించాడని బాధితుల ఆవేదన. బాధితులు అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. జోష్ ను నిలదీయగా ప్రసన్న కుమార్ కే మొత్తం డబ్బులిచ్చానని చెబుతున్న వైనం. తమకు న్యాయం చేయాలని ప్రాధేయ పడుతున్నారు బాధితులు, మాకు డబుల్ బెడ్ రూం ఇవ్వకపోయినా సరే మా డబ్బులు మాకు ఇప్పించాలని వేడుకుంటున్నారు.



## నారసింహుడి సేవలో..

- తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ్రు శోభారాణి

**జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 24:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు ,సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర మహిళా,సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ్రు శోభారాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో వెంకట్రావు స్వామి వారి లడ్డు ప్రసాదం పాటు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు,ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐన్యాల చైతన్య రెడ్డి,కాంగ్రెస్ నేతలు అండెం సంజీవ రెడ్డి,నీలం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లోనే రికార్డు స్థాయిలో శ్రీ లక్ష్మి స్వామి హుండీ ఆదాయం



**జయభేరి, యాదగిరిగుట్ట, నవంబర్ 24:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. సోమవారం ఆలయ హుండీని అధికారులు,దేవస్థానం సిబ్బంది లెక్కించారు. కార్తీక మాసం సందర్భంగా 63 రోజుల హుండీ లెక్కింపు నిర్వహించగా, రూ.4,80,77,919 ఆదాయం వచ్చినట్లు, మిశ్రమ బంగారం 177 గ్రాములు, మిశ్రమ వెండి 9 కిలోల 700 గ్రాములు వచ్చినట్లు యాదగిరిగుట్ట ఆలయ ఈఓ వెంకట్రావు వెల్లడించారు. గతంలో వేసవి కాలంలో భక్తుల అధిక సంఖ్యలో విచ్చేసిన సమయంలో జూన్ 12 రోజున 44 రోజుల హుండీ లెక్కింపు నిర్వహించగా 4,47,66,560 ఆదాయం వచ్చిందని, ఇప్పుడు కార్తీక మాసంలో దానికి అంటే ఎక్కువ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్తీక మాసంలో అత్యధిక రికార్డు స్థాయి భక్తులు స్వామి వారిని దర్శించినట్లు, విశేషంగా ఈ ఒక్క నెలలోనే సుమారు ఇరవై అయిదు లక్షల పైగా భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నట్లు తెలిపారు. కార్తీక మాసం సత్యనారాయణ స్వామి వేల సంఖ్యలో వ్రతాలు ఆచరించుకున్నట్లు తెలిపారు.

## నూతన కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జయభేరి, పరకాల, నవంబర్ 24:**

పరకాల మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అంజయ్య ని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, నియోజక వర్గ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ పాలకుర్తి శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, మేరుగు శ్రీశైలం, md రంజాన్ ఆలీ,చిన్నాల గోనాద్, ఒంటేరు శ్రావణ్, మీడియా ఇంచార్జ్ దార్న వేణు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, లడే శ్రీకాంత్, బొచ్చు మోహన్, గొట్టే రమేష్, మార్క రజిని కాంత్, యాకుబ్ పాషా, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



**జయభేరి, తుర్కపల్లి, నవంబర్ 24 :**

ముదిరాజ్ ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ముదిరాజ్ ల సంఘం గ్రామ అధ్యక్షుడు లింగాల సత్యం అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో ప్రభుత్వం పంపిణీ చేసిన 42 వేల చేపల పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి దాసరి పెంటయ్య, నాయకులు శివరాత్రి జహంగీర్, ముత్యాల స్వామి, కొండ శ్రీకాంత్ ,గుర్రాల కనకయ్య ,గుర్రాల స్వామి, బండారి పాండు పాల్గొన్నారు.



# బీసీలకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం ఆగదు

**జయభేరి, కొండమల్లేపల్లి :**

బీసీ సమాజానికి చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు మా పోరాటం ఆగదని జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింత పల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ను చట్టసభలలో అమలు చేయాలని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చౌరస్తాలో మాట్లాడారు. వెంటనే ఎన్నికలు రద్దుచేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టసభలలో అమలయ్యకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అనుకూలంగా నడుచుకొని ప్రతి బీసీ కార్యకర్త, నాయకుల గెలుపునకు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, నూతన గంటి ఈశ్వర్,ఏరుకొండ రాము (ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) గిరి వెంకటయ్య, రామస్వామి, కోట్ల జగదీష్, ఎంఎ కైసర్ ఖాన్, బొడిగ శంకర్ గౌడ్, పెద్ది శెట్టి సత్యనారాయణ, బీసీ రాజ్యాధికార సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి రజనీకాంత్, మండల అధ్యక్షుడు సిలువేరు శ్రీధర్, భూతరాజు భరత్, మల్లేష్, యాదగిరి, నూతన గంటి జగన్, తోటపల్లి వెంకటేష్, బీసీ సంఘ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జయభేరి, కొండమల్లేపల్లి :**

మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం హైదరాబాదు రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ నిర్వాహకులు కూన భానుచందర్, మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించినారు.

# ఇనగాలకు శుభాకాంక్షలు తెలియజేసిన సోదా రామకృష్ణ



**జయభేరి, పరకాల, నవంబర్ 24:**

వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా సోమవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు నాయకులు బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి పంటలో అనువైన స్వల్పకాలిక రకాలను ఎంచుకోవాలి



**జయభేరి, గార్ల, నవంబర్ 24:**

యాసంగి వరి పంటలో స్వల్పకాలిక రకాలైన కేఎన్ఎం 1638,కేఎన్ఎం 7715, డబ్ల్యూ జి ఎల్ 1246 రకాలను 120 నుంచి 125 రోజుల కాల పరిమితితో ఎంచుకొని రైతులు యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడులు పొందాలని కెవికె మల్యాల ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ దిలీప్ సూచించారు. గార్ల రెవెన్యూ పరిధిలో వ్యవసాయ శాఖ,కెవికె మల్యాల శాస్త్రవేత్తలు సోమవారం వరి పంట క్షేత్ర సందర్శన చేపట్టి రైతులకు యాసంగి పంటకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ,రైతులు వరి విత్తనాలకు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని, నీలి నారుమడికి ఒక కేజీ విత్తనానికి ఒక గ్రాము భావిష్టిన్ తో కలిపి శుద్ధి చేసుకోవాలని, దీని ద్వారా అగ్గి తెగులును సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.ఆఖరి దుక్కిలో 20 కేజీల జింకు సల్ఫేట్ ను కాంప్లెక్స్ ఎరువులతో కలపకుండా విడిగా వేసుకోవడం ద్వారా జింకు లోపాన్ని నివారించడం తద్వారా పోషకాలను వినియోగించుకునేలా జింక్ ఉపయోగపడుతుందని అన్నారు. మిర్చి పంటలో కొమ్మ కుళ్ళు తెగుళ్లను నివారించడానికి ట్రైకోడెర్మా విరిడిని లీటరు నీటికి 10 గ్రాములు, కోసైడ్ మందును రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు భాగం తడిచేలా పిచికారి చేయాలని సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో కెవికె మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతి కుమార్, సుహాసిని,మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు,రైతులు ప్రకాష్, మీరా పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరం పొడవున వందేమాతర గీతాలాపన

**జయభేరి, దేవరకొండ :**



ప్రభుత్వం పెన్షనర్స్ సేవాసదనం నందు ఈ రోజు జరిగిన నెల వారి కార్యవర్గ సమావేశం నందు జాతీయ పాతాక ప్రదర్శన చేసి వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా నవంబర్. 7.2025 నుండి 2026 వరకు సంవత్సరం కాలం వందేమాతర గీతం పండుగ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా ఈ రోజు కార్యవర్గ సమావేశంలో సామూహిక గీతాలాపన చేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ వందేమాతర గీతం స్వతంత్ర సంగ్రామములో భారతీయులకు ఎంతో స్ఫూతిని ఇచ్చిది, ప్రజలలో నాదేశం, నా ప్రజలు, నాప్రాంతం మేము పరిపాలించుకోyవాలి, దానికోశం ప్రాణాలైన ఇద్దాం అనే స్ఫూతిని కలిగించినది అన్నారు.అనంతరం జరిగిన సమావేశంలో మొదటి అంతస్తు భవన నిర్మాణం గురించి, సబ్ కమిటీల ఏర్పాటు, అనంతరం ఈ మాసం కోశాధికారి పంగునూరు లింగయ్య ఆర్థిక నివేదిక సమర్పించగా ఏమోదించడం జరిగినది. ప్రభుత్వం 5 కరువు బత్యాలు, హెల్త్ కార్డులు,పి. ఆర్. సి త్వరగా మంజూరు చేయాలని, 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి రావాలసిన సొమ్ములు అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వాని కోరినారు. అనంతరం సంయుక్త కార్యదర్శి తన కుటుంబ సభ్యుల పుట్టినరోజు రోజులు సందర్భంగా భోజనం అందజేసినారు. ఈ సమావేశంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కోర్యనిర్వాహక కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ షరీఫ్, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, ఆడిటర్స్, కార్యవర్గ సభ్యులు జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి ఆధ్వర్యంలో వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలు

**జయభేరి, పరకాల, నవంబర్ 24:**



పరకాలలో వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో సామూహిక వందేమాతరం గీతాలాపన జరిగింది. పరకాల పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ పతాకాలతో పాల్గొని పూర్తి వందేమాతరం గేయాన్ని గానం చేశారు. పరకాల నియోజకవర్గ బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, వందేమాతరం పూర్తి ఆరు చరణాలతోపాటు దాని భావాన్ని ప్రతి భారతీయుడు గర్వంగా గానం చేయాలని పిలుపునిచ్చారు. "వందేమాతర గీతమే స్వాతంత్ర్య పోరాటానికి ఊపునిచ్చింది" అని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. వందేమాతరంలోని దేవి దుర్గమ్మ, భరతమాత అంశాలున్న చరణాలను కాంగ్రెస్ మైనార్టీల ప్రసన్నత కోసం తొలగించిందని విమర్శించారు. "ఇప్పుడు ప్రతి భారతీయుడు వందేమాతరం అర్థం తెలుసుకొని గర్వపడాల్సిన సమయం వచ్చింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాచం గురుప్రసాద్, ఆర్ పి జయంతి లాల్, చందుపట్ల రాజేందర్రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, మేకల రాజవీరు, ప్రధాన కార్యదర్శిలు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, బిజెపి జిల్లా నాయకులు కుక్కల విజయ్ కుమార్, మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, భాస్కరాచారి, దంచనాల సత్యం, పావుశెట్టి శ్రీనివాస్, కానుగుల గోపీనాథ్, ముత్యాల దేవేందర్, ఆకుల శ్రీధర్, ధర్నా సునీల్, దామ సతీష్, సంఘ నరేష్, మరాటి నర్సింగరావు, ఆకుల రాజేందర్, సంఘ నరేష్, దంచనాల కిరణ్, మై భారత్ ఇన్చార్జ్ వావిలాల వెంకట రమణ, బల్ప గురి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఇనుగాల

**జయభేరి, పరకాల, నవంబర్ 24:**

హనుమకొండ భవాని నగర్ నందు హనుమకొండ డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు

**జయభేరి, దేవరకొండ :**



ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో ఎంపీడీవో అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమం బాల్యవివాహాలు, బాలల అక్రమ దత్తత, మాదకద్రవ్యాల వినియోగం ,బాలలపై లైంగిక వేధింపులు వంటి బాలల సమస్యలను అధిగమించుటకై మండల స్థాయిలలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ.. ఎక్కడైనా బాల్యవివాహాలు, అక్రమ దత్తత వంటి సమస్యలు వచ్చినప్పుడు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియపరిచారు. MRO సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పరిస్థితుల కారణంగా చదువు మానేసి అవకాశం ఉన్న బాలలు బాల్యవివాహాలు జరిగే ఆస్కారం ఉన్న కుటుంబాలపై ప్రత్యేకంగా పెట్టాలని తెలియపరిచారు, MPDO పార్వతి మాట్లాడుతూ.. బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి, గ్రామాన్ని బాలుల స్నేహపూర్వక గ్రామంగా మార్చేందుకు కృషి చేయాలి ప్రతి గ్రామ సభలో పిల్లల గురించి చర్చించేలా చూడాలి అని తెలియజేశారు. MEO మత్రు నాయక్ మాట్లాడుతూ.. ఆరేండ్లకు పైబడిన బాలలందరూ బడికి వెళ్లేలా చూడాలని, బడి మాని వేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించాలని, పిల్లలు ఇంటి పనులు వ్యవసాయ పనులు సహా ఎటువంటి పనులు వెళ్లకుండా చూడాలని తెలియపరిచారు, (DCPU) జిల్లా బాలల పరిరక్షణ విభాగం అంజలి& రమణి బాలలపై లైంగిక వేధింపులు బాలల హక్కుల ఉల్లంఘటనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు పోలీస్ హెల్ప్ లైన్ 100కు ఫోన్ చేయాల్సిందిగా తెలియపరిచారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ మౌనిక మాట్లాడుతూ అక్రమ రవాణా, బాల్యవివాహాలు శిశు విక్రయాలు జరిగితే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు తీసుకోవడం వివరించారు. ఈ కార్యక్రమంలో MPO సాగర్ నాయక్ యువజన సంఘం నాయకులు కొర్ర రామ్ సింగ్, ముకురోజు రాజు, హెల్త్ సూపర్వైజర్ సఫియా, ANM అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు N రాధా, D చిట్టెమ్మ, M విజయలక్ష్మి, మెప్మా కోఆర్డినేటర్ జగమంతు, స్కూల్ టీచర్లు, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఆప్కారి పోలీస్ స్టేషన్ ప్రారంభం




**జయభేరి, ఉప్పల్ :**

నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఆప్కారి (ఎక్సైజ్) పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన శాసనమండలి సభ్యులు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎక్సైజ్ ఈఎస్ నవీన్ కుమార్ ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

- **అభివృద్ధిలో నంబర్ 1 డివిజన్ గా చిల్కానగర్**
- **చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 10 లక్షల రూపాయలతో పలు కాలనీలో బస్తీల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి.**

**జయభేరి, ఉప్పల్ :**



చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బీరప్ప గడ్డ మస్జిద్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో పలు వీధుల్లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులు. ఈస్ట్ కళ్యాణపురి, బ్యాంక్ కాలనీ లోనీ ఉద్యానవనాల్లో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో పలు మౌలిక వసతుల ఏర్పాటు. పిల్లల ఆట పరికరాలు (ప్లే ఎక్విప్మెంట్), వాకింగ్ ట్రాక్, వాచ్మెన్ రూమ్, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు పనులు, కళ్యాణ్ పూరిలో నూతన వాటర్ పైప్లైన్ ఏర్పాటు. చిల్కానగర్ అంబేద్కర్ స్టాచ్యూ వెనుక నుండి డాక్టర్ అశోక్ హాస్పిటల్ క్లినిక్ వరకు సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ కి అత్యధికంగా అభివృద్ధి పనులకు నిధులు సేకరించామని ఇప్పటికీ 100 కోట్ల రూపాయలు దాటాయని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పెద్ద ఎత్తున నిధులు సేకరించే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో DE వెన్నెల గౌడ్ AE రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు, బస్తీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మతం పేరుతో చంపడం చాలా తప్పు..
## ఇస్లాం మతంలోకి వెళ్లడానికి కారణం ఇదే..


భారతీయ సంగీత ప్రపంచంలో అపార ప్రతిష్టను సంపాదించిన మాస్ట్రో ఏఆర్ రెహమాన్ ఇటీవల తన ఆధ్యాత్మిక ప్రయాణం, సూఫీయిజం స్వీకరణ గురించి ఓ పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. మద్రాసులో దిలీప్ కుమార్ రాజగోపాలన్ అనే హిందూ కుటుంబంలో జన్మించిన రెహమాన్, తరువాత సూఫీయిజం ప్రభావంతో ఇస్లాంను స్వీకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ మార్పుకు కారణాలేమిటో ఆయన స్వయంగా వివరించారు. నిఖిల్ కామత్ నిర్వహించిన పోడ్‌కాస్ట్‌లో రెహమాన్ మాట్లాడుతూ..నేను హిందూ, ఇస్లాం, క్రైస్తవ మతాలు సహా అన్ని మతాల గురించి చదివాను. మతం పేరుతో ఇతరులని హింసించడం నాకు అస్సలు నచ్చదు. మనం వినోదం కోసం కలిసి వచ్చే ప్రతి సంగీత వేదిక నాకు ఒక పుణ్యస్థలంలా అనిపిస్తుంది. భిన్న మతాలు, భిన్న భాషల నుంచి వచ్చిన ప్రజలు సంగీతం ద్వారా ఒకటవుతారు అని తెలిపారు. సూఫీయిజం పట్ల తన ఆకర్షణను తెలిపారు రెహమాన్. "సూఫీయిజం అంటే చనిపోయే ముందు చనిపోవడం లాంటిది. అహంకారం, లోభం, అసూయ వంటి భావాలు చనిపోవాలి. ఈ తెరలు తొలగితేనే మనం పారదర్శకత, ప్రేమ, దయ వంటి లక్షణాలను పొందుతాం," అని చెప్పారు. మనం ఏ మతాన్ని అనుసరించినా... చివరికి నమ్మకం, నిజాయితీ, మంచి పనులు మాత్రమే ముఖ్యం. ఆధ్యాత్మిక శ్రేయస్సు ఉంటే భౌతిక శ్రేయస్సు కూడా సహజంగానే వస్తుంది," అని తెలిపారు. సూఫీయిజాన్ని ఎందుకు ఎంపిక చేసుకున్నారన్న ప్రశ్నకు, సూఫీ మార్గంలో ఎవరినీ బలవంతం చేసి మత మార్పిడి చేయరు. ఇది హృదయం నుంచి వచ్చే నిర్ణయం. నాకు, మా తల్లికి ఆధ్యాత్మికంగా ఇది సరైన మార్గం అనిపించింది. మేము సంగీత విద్వాంసులం... ఈ మార్గం మాకు మరింత స్వేచ్ఛను ఇచ్చింది," అని స్పష్టం చేశారు. ఇక ఏఆర్ రెహమాన్ ప్రస్తుతం వైవిధ్యమైన చిత్రాలకి పని చేస్తున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ - జాన్వీ కపూర్ కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలోని 'చికిరి చికిరి' పాట ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. రానున్న రోజులలో ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన మరికొన్ని బాణీలు కూడా ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

# 'చికిరి చికిరి'
## ఊహించిన దానికంటే భారీ క్రేజ్




రామ్ చరణ్ చేసిన చికిరి చికిరి స్టెప్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎ.ఆర్. రెహమాన్ అందించిన సంగీతం, రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్ కలిసివచ్చి ఈ పాటను సోషల్ మీడియాలో సునామీలా మార్చేశాయి. యూట్యూబ్‌లో కూడా ఈ పాట వ్యూస్ వేగంగా పెరుగుతూ 100 మిలియన్ మార్క్ (10కోట్ల) ను చేరుకుంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి ఈ రికార్డ్ సాధించినట్టు మేకర్స్ తెలియజేశారు. ఈ రికార్డ్ పట్ల మెగా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లోనే కాదు... ఉత్తర భారతదేశం, విదేశాల్లో ఉన్న సినీ అభిమానులు కూడా ఈ పాటకు ఫిదా అవుతున్నారు ఈ పాటకు వేసిన స్టెప్పులు, ముఖ్యంగా రామ్ చరణ్ చేసిన చికిరి స్టెప్, సాధారణ డ్యాన్స్ స్టెప్‌కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉందని నిపుణులు చెబుతుండటంతో మరోసారి పెద్ద చర్చకు దారితీసింది. ఈ స్టెప్ చేస్తూ కాళ్లు, చేతులు ఒకేసారి కదిలించటం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది అని వైద్య నిపుణులు అంటున్నారు. మెదడు మరియు శరీరానికి ఆక్సిజన్ సరఫరా సమానంగా జరుగుతుంది. హార్ట్ రేట్ నియంత్రణలో ఉండటంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. లైట్ కార్డియో వర్కౌట్‌లానే పనిచేసే రోజువారీ శక్తిని పెంచుతుందని చెబుతున్నారు. జిమ్‌లలో కూడా ఇప్పుడు చాలామంది యువత చికిరి చికిరి స్టెప్స్ వేస్తూ తీసిన వీడియోలు షేర్ చేస్తుండటం ట్రెండ్ అయ్యింది.

# శ్రద్దా దాస్ త్రికాల పూర్తి..



శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. సాహితి అవంచ, ఆమని, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి వంటి వారు ముఖ్య పాత్రల్లో నటించారు. తనికెళ్ల భరణి, సాయి దీనా కూడా కీలక పాత్రల్లో ఉన్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. మాస్టర్ మహేంద్రన్ యాక్షన్ సీక్వెన్స్, నటుడు అజయ్ విశ్వరూపం, పవర్‌ఫుల్ డైలాగ్స్, శ్రద్ధా దాస్ మేకోవర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ట్రైలర్‌తో క్రియేట్ అయిన హైప్ కారణంగా, 'త్రికాల' చిత్రానికి నార్త్ ఇండియాలోనూ బిజినెస్ జరగడం విశేషం. ప్రస్తుతం అన్ని చోట్లా ఈ సినిమాపై మంచి డిమాండ్ ఏర్పడింది. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నర్ హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించడం మరో ప్రధాన ఆకర్షణ. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి సంచలన చిత్రాలకు మ్యూజిక్ అందించిన ఆయన, ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', పూరివిజయ్ సేతుపతి సినిమాలకు పనిచేస్తున్నారు. అయినా కూడా 'త్రికాల' కథ నచ్చి, ఈ సినిమాకు సంగీతం అందించారు. ఇందులో ఆయన సౌండింగ్ ప్రత్యేకంగా నిలుస్తుందని చిత్ర బృందం తెలిపింది. 'త్రికాల'కు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం పూర్తి అయ్యాయి. చిత్ర యూనిట్ ఇప్పుడు ప్రమోషన్స్ కార్యక్రమాల్ని పెంచే పనిలో పడింది. ఒక్కో పాటను రిలీజ్ చేస్తూ సినిమాపై మరింత బజ్‌ను క్రియేట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. డిసెంబర్ నెలలో సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

బాలీవుడ్ నటీమణి శ్రద్ధా కపూర్ షూటింగ్ సమయంలో గాయపడ్డారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఈతా' బయోపిక్ సెట్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో శ్రద్ధా ఎడమ కాలి వద్ద ఫ్రాక్చర్ కావడంతో సినిమా షూటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే ఈ ప్రమాదంతో అభిమానులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో శ్రద్ధా కపూర్ తన ఆరోగ్య పరిస్థితిపై స్పందించారు. ఒక అభిమాని పోస్ట్ చేసిన ప్రశ్నకు ఆమె రిప్లై ఇస్తూ, అది పెద్ద దెబ్బ ఏమీ కాదు. కాలి కండరానికి దెబ్బ తగిలడం వలన కొద్దిగా ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను అని శ్రద్ధా కపూర్ పేర్కొన్నారు. శ్రద్ధా కపూర్ ఎడమ కాలుకు గాయం కావడంతో 'ఈతా' షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా కోసం శ్రద్ధా కపూర్ దాదాపు 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా ఈ మధ్య వార్తలు రావడం చూశాం. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నాసిక్‌లో షూటింగ్ జరుగుతోంది. మిడ్‌డే నివేదిక ప్రకారం, ఒక పాటను చిత్రీకరిస్తున్న సమయంలో శ్రద్ధా ఈ ప్రమాదానికి గురైంది. స్పీడ్ డ్యాన్స్ మూమెంట్స్ వేస్తూ బరువైన ఆభరణాలు, నౌవారీ చీర ధరించి ఉన్న శ్రద్ధా శరీర బరువు మొత్తం ఎడమ కాలిపై వేయడంతో బ్యాలెన్స్ కోల్పోయి కిందపడ్డట్లు తెలిసింది. ఈ పాత్ర కోసం శ్రద్ధా 15 కిలోల పైగా బరువు పెరిగినట్టు యూనిట్ వర్గాలు వెల్లడించాయి. ప్రమాదం తర్వాత వెంటనే ముంబైకి తరలించిన శ్రద్ధా, కొన్ని భావోద్వేగ సన్నివేశాల చిత్రీకరణలో పాల్గొనడానికి ప్రయత్నించినా, నొప్పి ఎక్కువ కావడంతో షూటింగ్‌ను నిలిపివేశారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాత మరో రెండు వారాల్లో చిత్రీకరణను తిరిగి ప్రారంభిస్తామని చిత్రబృందం తెలిపింది. 'ఈతా' సినిమా మహారాష్ట్రకు చెందిన ప్రముఖ తమాషా కళాకారిణి విఠాబాయి నారాయణగావ్కర్ జీవిత కథ ఆధారంగా రూపొందుతోంది. 'తమాషా సామ్రాజ్ఞి'గా పేరుగాంచిన విఠాబాయి జానపద నృత్యానికి చేసిన సేవలకు గాను 1957 మరియు 1990లో రాష్ట్రపతి పురస్కారాలు అందుకున్నారు.



# ప్రస్తుతం తన పరిస్థితి ఎలా ఉంది అంటే..!

# యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిసిన గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డివోషనల్ యాక్షన్ విజువల్ వండర్ అఖండ 2 ది తాండవం పై అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 5న గ్రాండ్ పాన్‌ఇండియా విడుదలకు సిద్ధంగా ఉంది. ముంబైలో సింగిల్ విడుదల చేశారు.

బెంగళూరులో అద్భుతమైన ట్రైలర్ లాంచింగ్ తర్వాత ఈ చిత్రం ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ట్రైలర్ సనాతన ధర్మాన్ని అద్భుతంగా చాటి చెప్పింది. బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను, నటి సంయుక్త, నిర్మాతలు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి అఖండ టీంని కలవడానికి సమయం తీసుకున్నారు. సినిమాలో రష్‌లను వీక్షించారు. ఈ సినిమా భారీ కాన్వాస్, భక్తి కథనం, అద్భుతమైన విలువలని ప్రదర్శించే విధానం చూసి ముఖ్యమంత్రి ముగ్ధులయ్యారు. చిత్ర యూనిట్ యోగి ఆదిత్యనాథ్‌కు సింబాలిక్ ట్రైడెంట్‌ను బహూకరించింది.

అద్భుతమైన కంటెంట్ ప్రేక్షకులకు అందరిలో ప్రతిధ్వనించే భక్తి చిత్రాన్ని అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి నిర్మాతలను ప్రశంసించారు. ఈ హైప్రొఫైల్ సమావేశం సినిమా పాన్‌ఇండియా ఎట్రాక్షన్ ని బలోపేతం చేయడమే కాకుండా ఉత్తర భారత మార్కెట్‌లో ఉత్సాహాన్ని మరింత పెంచుతుంది.

విడుదల దగ్గర పడుతుండటంతో, అఖండ 2 బృందం ప్రమోషన్‌లను మరింత పెంచడానికి సన్నాహాలు చేస్తోంది, స్టార్ పవర్, భక్తి ఇతివృత్తాలు, కీలకమైన సాంస్కృతిక వ్యక్తులకు చేరువ కావడం అఖండ 2 ను సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ఈవెంట్ గా నిలిపింది. M. తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట భారీ స్థాయిలో నిర్మించిన అఖండ 2ని దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తూ ఉత్తర భారతం అంతటా భారీగా విడుదల చేయనున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**